క్లుప్తంగా

ఉన్నతమైనది హైందవ ధర్మం
ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



నరసరావుపేట ఈస్ట్: హైందవ ధర్మం, సంస్కృతి ఎంతో ఉన్నతమైనవని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. విశ్వహిందూ మహాసంఘ భారత్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్నాడుజిల్లా హైందవ భజన మండలి సమ్మేళనంలో భాగంగా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బులియన్ మర్చంట్స్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, పూరా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పూరా భాస్కరరావు, భజన సమ్మేళనం చైర్మన్ జొన్నలగడ్డ శ్రీరామమూర్తి, వేదాంతం గోవింద రామానుజాచార్యులు, కొప్పురావూరి లక్ష్మీనారాయణ, జొన్నలగడ్డ రాజరాజేశ్వరి, మిత్తింటి రాధ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యం కోసం..
నాదెండ్ల: తాజా పండ్లు, ఆకుకూరల్లో మంచి పోషక విలువలు ఉంటాయని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు వెంకటరమణ, జోజమ్మ చెప్పారు. మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో సోమ వారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పలు శాఖల విధానాలపై సమీక్ష
బొల్లాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ గౌసియాబేగం పలు శాఖల అధికారులు, సిబ్బందితో సోమవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయాల పరిధిలో అన్నింటి సేవలకు సంబంధించి డిజిటల్ అసిస్టెంట్స్ వసూలైన నగదు జమ చేయడం వంటి వివరాలపై సమీక్ష చేశారు. మండలంలోని గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లోపాలు వంటి వాటిపై సమీక్ష నిర్వహించి, ఇటీవల కురిసిన వర్షాలకు ఆయా శాఖలకు సంబంధించి నివేదికను కలెక్టర్ కార్యాలయంలో అందజేస్తామని ఎంపీడీవో తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ
వినుకొండ(నూజెండ్ల): మహిళ మెడలోని గొలుసును చోరీ చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణంలోని కొత్తపేట గ్యాస్ సలీం బజారులో మహిళలు అరుగుపై కూర్చొని ఉండగా ఇరువురు యువకులు ద్విచక్రవాహనంపై వచ్చి ఒకరు బైక్ దిగి వచ్చి ఏదో అడ్రస్ అడుగుతున్నట్లు నటించి మహిళ మెడలోని గొలుసు లాక్కొని పరారయ్యారు. సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు నిందితుల కోసం సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై బీరు సీసాలతో దాడి
నరసరావుపేట టౌన్: యువకుడిపై బీరు సీసాలతో నలుగురు యువకులు దాడి చేసిన సంఘటన పట్టణంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ఎస్. రామకృష్ణ మద్యం సేవించేందుకు సత్తెనపల్లి రోడ్డులోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లాడు. స్వల్ప వివాదం నేపథ్యంలో అతనిపై అప్పటికే మద్యం సేవించి ఉన్న నలుగురు యువకులు దాడికి పాల్పడ్డారు. క్షతగాత్రుడిని స్థానికులు సమీపంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం
చిలకలూరిపేట: ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన విద్యాసంస్థల్లో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాటూరి మెడికల్ కళాశాల సహకారంతో నిర్వహించిన శిబిరంలో 800మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి, వైద్యులు కృపాస్రవంతి, సంజయ్, నవీన్, రాజ్‌కమల్, ఆంజనేయులు, గిరిధర్, విష్ణు, డేనియల్, కీర్తి, సూర్య, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు..
నాదెండ్ల: గణపవరం గ్రామంలో జరుగుతున్న వరుస చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్సై జి పుల్లారావు గ్రామంలోని బ్యాంకు సెంటర్‌లో నాలుగు కూడళ్ళ వద్ద సీసీ కెమేరాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కెల్లంపల్లి అచ్చయ్య, కాట్రు శ్రీనివాసరావు, గాలిబుచ్చయ్య, శివరామకృష్ణ, కెల్లంపల్లి శ్రీనివాసరావులు అందించిన రూ.25 వేల ఆర్థికసాయంతో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి పోలీస్‌స్టేషన్ సర్వర్‌కు అనుసంధానించినట్లు తెలిపారు. త్వరలో గ్రామంలో మరి కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా చోరీల నియంత్రణ, నేరాల విచారణకు మార్గం సుగమమౌతుందని తెలిపారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి
నరసరావుపేటరూరల్: భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించి పంటలను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి తెలిపారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలను సోమవారం ఆయన పరిశీలించారు. మండలంలోని పాలపాడులో పర్యటించిన బోదెలు ఉన్న మినుము పంట వర్షానికి దెబ్బతినడాన్ని గుర్తించారు. దీంతోపాటు కోతకు సిద్ధంగా ఉన్న మినుము రంగు మారడంతో తీసుకోవాల్సిన నష్ట నివారణ చర్యలను సూచించారు.

వాడవాడలా రాజన్నకు మహా నివాళి

- మహానేత స్ఫూర్తితోనే వైఎస్సార్ సీపీ ముందుకు సాగుతోంది
- డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సభలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి
- పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులు
- అనేక చోట్ల అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు



రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయ సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: మహానేత డాక్టర్ వైఎస్సార్ స్ఫూర్తితోనే వైఎస్సార్ సీపీ ముందుకు సాగుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం నియోజకవర్గంలోని వార్డులు, గ్రామాల్లో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమాల్లో డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామిరెడ్డిపేట పాతసమితి కార్యాలయ సెంటర్‌లోని విగ్రహానికి ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ ఏవీ రామలింగారెడ్డితో కలిసి నివాళులు అర్పించారు.

- కేర్ పబ్లిక్‌స్కూలు పక్కనే ఉన్న వైఎస్సార్ రహదారి ప్రవేశమార్గంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం, రామిరెడ్డిపేట 21వ వార్డు ఎస్ఎస్ఎన్ కళాశాలకు వెనుకవైపున ఉన్న విగ్రహాలకు నివాళులు అర్పించి అన్నదానం చేశారు.
- ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్సార్ సీపీ అసోసియేషన్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.
- ప్రకాష్‌నగర్ రిక్షాసెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులు అర్పించి మద్దిరెడ్డి నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన పులిహోర పంపిణీని ప్రారంభించారు.
- 60అడుగుల రోడ్డు, షాలెంనగర్, రెడ్డినగర్‌లలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి అన్నదానం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, నాయకులు డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి, డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాజావలి మాష్టారు, కామిరెడ్డి నరిసిరెడ్డి, గంటినపాటి గాబ్రియేలు, మద్దిరెడ్డి నరసింహా రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

మహానేతకు నివాళి

నరసరావుపేట రూరల్: మహానేత డాక్టర్ వైఎస్



రామిరెడ్డిపేటలో అన్నదానం చేస్తున్న నాయకులు

రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కోటప్పకొండ యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, రెడ్ల సత్రంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సత్రం కమిటీ అధ్యక్షుడు కంజుల వీరారెడ్డి, కార్యదర్శి పాలిమేర వెంకటేశ్వరరెడ్డి, కోశాధికారి మాగులూరి సుబ్బారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడు, రొంపిచర్ల, వడ్లమూడివారిపాలెం, విప్పర్లపల్లి, ఎడ్వర్డ్‌పేట తదితర గ్రామాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు మండలంలోని కారుమంచి, పొట్లూరు, వేల్పూరు, శావల్యాపురం,గంటుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ వైస్సార్ సీపీ నాయకులు జుజ్జరి ఐరామమూర్తి మండల వైస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు, సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు కొణతం ఏరుకలరెడ్డి, ఈశ్వరయ్య, కొండపల్లి వెంకయ్య,ఏసురాజు, ఐరామమూర్తి, కొండారెడ్డి, ముట్లూరి సత్యం, జాలయ్య పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి : మహానేత డాక్టర్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాచవరంలో

రొంపిచర్ల: మండలంలోని మాచవరం, అన్నవరం, వి.రెడ్డిపాలెం, కొత్తపల్లి, బుచ్చిబాపన్నపాలెం తదితర గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిలావిగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో మాజీ మండల కన్వీనర్ పచ్చవ రవీంద్రబాబు, సర్పంచ్ ఏసుపాదం, ఏరువ సత్యనారాయణరెడ్డి, కేసర బాలిరెడ్డి, యేరువ శ్రీనివాసరెడ్డి, మాదిరెడ్డి బాలకోటిరెడ్డి, గోపు కొండలు, చంద్రశేఖర్‌రెడ్డి, చిట్యాల శ్రీనివాసరెడ్డి, పులి అంజిరెడ్డి, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళులు

నాదెండ్ల: యడ్లపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని సోమవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు నిర్వహించారు. మైదవోలు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, సేవాదళ్ పల్నాడు అధ్యక్షుడు కల్లూరి విజయ్‌కుమార్, నాయకులు సయ్యద్ సుభాని,ఆలోకం నారాయణ, బొంతా ప్రభుదాసు, శామ్యూల్‌పాల్, శ్రీనివాసరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

నాదెండ్లలో..

నాదెండ్ల: మహానేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో సోమ వా రం నిర్వహించారు. అన్నదానాలు, అల్పాహార పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, నాయకులు శంకరరెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆముదాలపల్లి అంజి, అనిశెట్టి కోటేశ్వరరావు, షేక్ బాజీవలి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో...



వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వినుకొండ(నూజెండ్ల): శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయం నందు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి, చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మహానాయకుడు, మహానేత ఎక్కడా ఉండరని కొనియాడారు. కార్యక్రమంలో సమితి సెక్రెటరీ సుధాకరరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, పగడాల వెంకటరామి రెడ్డి, మేడం జయరామిరెడ్డి, ములకా రామ తులసిరెడ్డి, గంధం బాలిరెడ్డి, కేసరి ప్రకాష్‌రెడ్డి, సోము వెంకటేశ్వరరెడ్డి, మూలె బాల చెన్నారెడ్డి, బిక్కం వెంకట నారాయణరెడ్డి, మాలపాటి భాస్కర్‌రెడ్డి, ఇసిరెడ్డి రామిరెడ్డి, లేళ్ల అంజిరెడ్డి, సుబ్బారెడ్డి, తుమ్మా రామ కృష్ణారెడ్డి, కొత్త సుందర్‌రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పి.వి.రమణారెడ్డి, కూరపాటి అప్పిరెడ్డి, ములకా పెదయలమందారెడ్డి, నక్కా వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
ఘనంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు



ఉప్పలపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అభిమానులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండలకేంద్రమైన నూజెండ్లలో వైఎస్సార్ 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానసెంటర్లలో వైఎస్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ అమ్మిరెడ్డిఅంజిరెడ్డి మాజీసర్పంచ్ బాలపేరిరెడ్డి, కుర్రాపాపిరెడ్డి, మల్లంపాటి అంజిరెడ్డి, వంగూరిప్రాసాదుల తోపాటు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పాతుప్పలపాడు గ్రామంలో మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ప్రధానసెంటరులో విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కొత్త కృష్ణారెడ్డి, కట్టెంపూడి పిచ్చయ్యలతోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పాత త్రిపురాపురం గ్రామంలో చిన్నతరహా పరిశ్రమలడైరెక్టర్ తలారి ఆంజనేయులు, పార్టీ నాయకులు అడపా అప్పిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మండలంలోని రవ్వారం, మారెళ్లవారిపాలెం, వి.అప్పాపురం, రెడ్డిపాలెం, తలార్లపల్లి, గొల్లపాలెం, లింగముక్కపల్లి, పాత చెరుకుంపాలెం, గాంధీనగరం, సాయినగర్, కొత్తకొత్తపాలెం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

జన హృదయనేత రాజన్న: మాజీ ఎమ్మెల్యే బొల్లా



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బొల్లా

వినుకొండ(నూజెండ్ల): ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్న ఘనత మహానాయకుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత రాజన్న వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

ముండ్లమూరు బస్టాండ్ సెంటరులో..

పట్టణంలోని ముండ్లమూరు బస్టాండ్ సెంటరులో రాజన్న విగ్రహానికి మాజీఎమ్మెల్యే బొల్లా పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ చైర్మన్ గంధంబాలిరెడ్డి, ఎంపీపీలు మేడం జయరామిరెడ్డి, పగడాల వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీలు కృష్ణానాయక్ విజయలక్ష్మి రాజా, మున్సిపల్ వైస్‌చైర్మన్ బేతం గాబ్రియేలు, మండల కన్వీనర్, దండుచెన్నయ్య, వార్డు కౌన్సిలర్లు, గంటా కాలేషా, సానాల పుల్లయ్య, పార్టీ నాయకులు ములకా రామతులసిరెడ్డి, తలారి ఆంజనేయులు, దూమావత్ గోవిందునాయక్, న్యాయవాదులు కర్నాటి చెన్నకేశవరెడ్డి, ఎం.ఎస్ ప్రసాద్, తుమ్మా వెంకట రెడ్డి, లేళ్ళఅంజిరెడ్డి, సర్పంచ్‌లు కంచర్ల బాబు, పరిమిశేషయ్య, అయ్యప్పరెడ్డిలతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చరితార్థుడు డాక్టర్ వైఎస్సార్: ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



డాక్టర్ వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట: మానవీయ పాలనకు చిరునామాగా నిలిచిన చరితార్థుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ చెప్పారు. డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని భాస్కర్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గేరా లింకన్, షేక్ కరిముల్లా, ఏవీఎం సుభాని, కల్లి వెంకటరెడ్డి, అత్తులూరి షరీఫ్, ఎండీ జిలాని, పెన్నా సాంబశివరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ యూసుఫ్ ఆలి ఆధ్వర్యంలో పట్టణంలోని సుభానినగర్‌లో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.



యడ్లపాడులో నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు



గణపవరంలో నివాళులర్పిస్తున్న వలేటి, నాయకులు



శావల్యాపురంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



రొంపిచర్లలో రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం చంపుతామంటున్నారు

- జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహణ
- ఫిర్యాదులు స్వీకరించిన అదనపు క్రైం ఎస్పీ లక్ష్మీపతి



జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితుల ఫిర్యాదులను పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ లక్ష్మీపతి

నరసరావుపేట: భర్త చనిపోతే వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అన్నా, వదినలు వేధిస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని ఓ మహిళ జిల్లా అదనపు క్రైం ఎస్పీ సీహెచ్.లక్ష్మీపతికి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు లక్ష్మీపతి అధ్యక్షత వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

అన్నా, వదిన చంపుతామంటున్నారు !

నా భర్త రెండేళ్లక్రితం చనిపోయాడు. ఇన్సూరెన్స్ డబ్బులు రూ.3.40 లక్షలు వచ్చాయి. ఆ డబ్బులు ఇవ్వాలంటూ నా అన్న ఖాదర్, వదిన ఖాజాబి, బంధువులు కొట్టి వేధిస్తున్నారని, ఇవ్వకపోతే చంపుతామని బెదిరిస్తున్నారు.

–షేక్ సైదాబి, పెద్దిరెడ్డినగర్, నరసరావుపేట

అత్త, ఆడపడుచు వేధిస్తున్నారు

నా భర్త కరోనాతో చనిపోయాడు. అనంతరం నన్ను, నా పిల్లలను ఇంట్లో ఉండనీయకుండా అత్త, ఆడపడుచు బయటకు నెట్టారు. పుట్టింట్లో ఉంటున్నా. వారిపై చర్యలు తీసుకొని నాకు నివాసం కల్పించండి.

–రామచంద్రుల గౌతమి, నాగార్జుననగర్, సత్తెనపల్లి

అదనపు కట్నం కావాలట సార్!

వంశీకృష్ణతో నాకు ఆర్నెల్లు క్రితం వివాహమైంది. ఇటీవల ఒక అమ్మాయితో నా భర్తకు పరిచయం ఏర్పడి ఆమెతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. అప్పటి నుంచి అదనపు కట్నం కావాలంటూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు.

– ఎ.అంజలి, చల్లగుండ్ల, నకరికల్లు మండలం

ఉద్యానానికి నష్టం



నరసరావుపేటరూరల్: భారీ వర్షాల కారణంగా కూరగాయల పంటలకు నష్టం వాటిల్లినట్టు జిల్లా ఉద్యాన అధికారి సీహెచ్ రమణారెడ్డి తెలిపారు. మండలంలోని పెట్లూరివారిపాలెం, ఉప్పలపాడు గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించి అధిక వర్షాలతో దెబ్బతిన్న దొండ, సొరకాయ పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పందిరి సాగు చేస్తున్న దొండ, సొరకాయ పంటలు వర్షాల కారణంగా నేల కొరిగాయి. పంట నష్టం అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటిస్తున్నట్టు తెలిపారు.

అంటువ్యాధులు ప్రబలనివ్వకండి
శావల్యాపురం: వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ పనులు పారదర్శకంగా చేయాలని ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, ఏపీవో కె.రామారావులు పాల్గొన్నారు.

కుప్పగంజివాగు బ్రిడ్జీపై రాకపోకలు పునరుద్ధరణ
నాదెండ్ల: గణపవరం-చిలకలూరిపేట డొంక రోడ్డులోని కుప్పగంజివాగు ఉధృతిని సోమవారం పంచాయతీ కార్యదర్శిమారుతిబాబు సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కుప్పగంజివాగు బ్రిడ్జీపై నాలుగు అడుగుల మేర వరద నీరు ప్రవహించి ప్రజా జీవనం స్తంభించింది. సోమవారం వరద ఉధృతి తగ్గటంతో కుప్పగంజివాగు బ్రిడ్జీకి అడ్డుగా వేసి ముళ్ళకంపలు తొలగించి రాకపోకలకు అనుమతిచ్చారు.

చోరీకి యత్నించిన దొంగల ముఠా
నాదెండ్ల: తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి చోరీకి పాల్పడిన ముగ్గురు దొంగలను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సాతులూరు గ్రామంలోని గంగవరం సెంటర్‌లో బేతంచర్ల హనుమంత రావు ఇంటికి తాళాలు వేసి హైదరాబాద్‌లోని తన కుమారుడి వద్దకు వెళ్లాడు. ఆదివారం అర్ధరాత్రి ఏడుగురు దొంగలు ద్విచక్ర వాహనాలపై వచ్చి, హనుమంతరావు ఇంటి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువాని పగలగొట్టి చిందరవందర చేశారు. అయితే విలువైన వస్తువు లేవీ దొరకలేదు. దీంతో చందవరం సెంటర్‌లోని నేరెళ్ళ రమేష్ ఇంట్లో చోరీకి యత్నించారు. ఇంట్లో నిద్రిస్తున్న రమేష్ కుటుంబ సభ్యులు దొంగలను గుర్తించి పెద్దగా కేకలు వేశారు. దీంతో దొంగలు పారిపోయేందుకు యత్నించారు. అప్రమత్తమైన స్థానికులు దొంగల వెంటపడి ముగ్గురిని పట్టుకోగా, నలుగురు దొంగలు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు. పట్టుబడ్డ దొంగలకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బేతంచర్ల హనుమంతరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య
చిలకలూరిపేట టౌన్: అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. చిలకలూరిపేటఅర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో చౌత్రా సెంటర్‌లో నివాసం ఉండే బెల్లంకొండ భూలక్ష్మి (34) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. తన భర్త స్వగ్రామం కొండ పాటూరులో పొలం మీద చేసిన అప్పులతో దంపతులు ఇరువురు గొడవ పడేవారు. ఈక్రమంలో గతనెల 27వ తేదీ రాత్రి దంపతుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. భూలక్ష్మి దగ్గర్లోని కిరాణా షాపుకు వెళ్లి షోడాలో ఎలుకల మందు కలుపుకుని సేవించింది. తాగిన విషయం భర్తకు చెప్పలేదు. గతనెల 29వ తేదీన ఆరోగ్యం బాగోలేకపోవడంతో అనుమానం వచ్చిన భర్త ఆరా తీయగా ఎలుకలమందు తిన్నట్లు తెలిపింది. భూలక్ష్మిని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందింది. మృతురాలి తల్లి ఉప్పుసాయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇరువురు కుమార్తెలు ఉన్నారు.